ప్రజాశక్తి

బుధవారం 12 జూన్ 2024 8 పేజీలు





ప్రకాశం బాపట్ల

టిడిపి ఎమ్మెల్యేల్లో ఉత్కంఠ.!

- మంత్రివర్గంలో చోటుపై ఆశలు..
- అధిష్టానం ఫోన్ కోసం ఎదురుచూపులు
- నేడు కొత్త ప్రభుత్వం ఏర్పాటు

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

కొత్త ప్రభుత్వం బుధవారం నాడు కొలువు తీరనుంది. సిఎంగా చంద్రబాబు, మంత్రులు ప్రమాణం చేయనున్నారు. మంగళవారంనాడు జరిగిన ఎన్డీయే శాసనసభాపక్ష సమావేశానికి విజయవాడ వెళ్లిన పార్టీ ఎమ్మెల్యేలు అక్కడే ఉన్నారు. బస చేసిన చోట ఉత్కంఠగా గడిపారు. మంత్రివర్గం జాబితా రాత్రి పొద్దు పోయే వరకూ విడుదల చేయలేదు. దీంతో ఎమ్మెల్యేలు అందరూ విజయవాడలోనే ఉన్నారు. అధిష్టానం పెద్దల నుంచి వచ్చే ఫోన్ కోసం ఉత్కంఠగా మధ్యాహ్నం నుంచే ఎదురుచూస్తున్నారు. ముందుగా ఎవరికీ సమాచారం ఇవ్వలేదు. ఎక్కువ మంది గెలిచినందున అధినేత చంద్రబాబుకూ మంత్రివర్గం కూర్పు పెద్ద సవాలుగా మారింది. ముందుగానే జాబితాను విడుదల చేస్తే అలకలు వుంటాయని ముందే గమనించిన ఆయన మీడియాకు కూడా ఎటువంటి ▶ 2లో



చంద్రబాబు సిఎంగా ప్రమాణ స్వీకారం చేయనున్న నేపథ్యంలో విద్యుత్ అలంకరణలో రేపల్లెలోని ఎంపిడిఒ కార్యాలయం



మాట్లాడుతున్న ప్రసాద్

జీవో నెంబర్ 117ను రద్దు చేయాలి

యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్ఎస్ ప్రసాద్

5లో ▶

పేద మహిళకు ఇంటి నిర్మాణం

ప్రజాశక్తి-చిన్నగంజాం

పేద మహిళకు దాతల సహకారంతో ఇల్లు నిర్మించి.. మంగళవారం అందజేశారు. సూర్యశ్రీ దివ్యాంగుల చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు తెలిపిన వివరాల ప్రకారం.. బాపట్ల జిల్లా చిన్నగంజాం మండలం ప్రభుదేవా కాలనీకి చెందిన కట్ట తిరుపతమ్మ అనే నిరుపేద మహిళ ఇంటింటికీ తిరిగి తల వెంట్రుకలు తీసుకొని.. స్టీల్ సామాన్ ఇస్తూ దానిపై వచ్చిన ఆదాయంతో జీవిస్తోంది. ఈమె భర్త ఇటీవల చనిపోయాడు. ముగ్గురు పిల్లలతో కుటుంబ పోషణకే ఇబ్బందులు పడుతోంది. గత ఆదివారం ప్రమాదవశాత్తూ జరిగిన సంఘటనలో తిరుపతమ్మ నివాసం ఉంటున్న పూరిపాక అగ్నికి ఆహుతైంది. దీంతో ఆమెకు సూర్యశ్రీ దివ్యాంగుల చారిటబుల్ ట్రస్ట్, చేయూత మిత్రమండలి బేస్తవారిపేట, నవ స్వప్న ఫౌండేషన్ సంయుక్తంగా ఇంటి నిర్మాణం పూర్తి చేసి.. మంగళ వారం నాడు కట్ట తిరుపతమ్మకు అందజేశారు.


మహిళకు ఇంటిని అప్పగిస్తున్న సంస్థల నిర్వాహకులు

టిడిపి ఎమ్మెల్యేల్లో ఉత్కంఠ.!

(మొదటిపేజీ తరువాయి)

లీకులూ ఇవ్వలేదు. ఉమ్మడి ప్రకాశంలో సీనియర్ ఎమ్మెల్యేలు గొట్టిపాటి రవికుమార్, ఏలూరి సాంబశివరావు, డోలా వీరాంజనేయస్వామి, దామచర్ల జనార్దన్ తదితరులు ఆశావాహుల్లో ఉన్నారు. వీళ్లంతా అధిష్టానం నిర్ణయంపై ఉత్కంఠగానే ఉన్నారు. అందరూ ఫోన్లు దగ్గర పెట్టుకొని ఎప్పుడు కాల్ వస్తుందోనని ఉత్కంఠతో గడిపారు. ఇక కొత్త ప్రభుత్వం ఏర్పాటవుతున్నందున ప్రభుత్వ కార్యాలయాలకు లైటింగు వేశారు. రంగుల రంగులతో అలంకరించారు. చంద్రబాబు ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని ప్రజలు తిలకించేందుకు అధికారులు మున్సిపల్ కేంద్రాల్లో పెద్దపెద్ద తెరలు ఏర్పాటు చేశారు. ఇక విజయవాడకు తెలుగుదేశం, జనసేన కార్యకర్తలు భారీగా తరలివెళ్లనున్నారు. ఇక విజయవాడలో సిఎం ప్రమాణం నేపథ్యంలో జాతీయ రహదారిపై లారీలు, ఇతర వాహనాల రాకపోకలను చీరాల రహదారి మీదుగా మళ్లించారు.

CHANGE OF NAME

I, CHITTIBOIYINA KOTESWARA RAO (Old Name), S/o. LAKSHMAIAH, Resident of D.No.1-97, Vellampalli Village, Maddipadu Mandal, Prakasam District-523211, Andhra Pradesh., I have changed my name as CHITTIBOINA KOTESWARA RAO (New Name), S/o.CHITTIBOINA LAKSHMAIAH Henceforth my name is known as CHITTIBOINA KOTESWARA RAO as per affidavit dated 17-05-2024 before public Notary, ONGOLE.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS:: GUNTUR
Dispute No.:58 /2023

Between:
M/s Kalpataruvu Chits India Pvt.Ltd., Rep by its Foreman S. Srinivasa Reddy ...Disputant
And
Gundapaneni Venu Babu & Others ...Opponents

To
Opp.No-2: Devarapalli Murali Kirshna Reddy, S/o. Krishna Reddy, Lecturer in Maths, Narayana Junior College, Mangamur Road, Near Panchamukha Anjaneya Swamy Temple, Ongole(Po), Prakasam (Dt).

Please take notice that the above dispute is filed against opponents for Recovery of amount .The same is posted to Dt: 30-07-2024 for the appearance of you before the Deputy Registrar of Chits Office District Registrar, Guntur @ 10-30 AM. If you fail to attend the office of Deputy Registrar of Chits on that day the matter will be heard and decided exparte basis on the material available.

(By order of the Deputy Registrar of Chits)
Kalyanam Krishna Murthy, Advocate for Disputant, Guntur.

మట్టి పరీక్షలపై రైతులతో సమావేశం

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

మండలంలోని వేములకోట గ్రామంలో ఉద్యానవన శాఖ పర్యవేక్షణలో డిజిటల్ గ్రీన్ వారి ఆధ్వర్యంలో రైతులకు నీరు మరియు మట్టి పరీక్షల గురించి సమావేశం మంగళ వారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిజిటల్ గ్రీన్ జిల్లా కో-ఆర్డినేటర్ కమలాకర్ మాట్లాడుతూ మట్టి పరీక్షలు ఎలా తీయాలో వివరించారు. వాటి వలన కలిగే ఉపయోగాలైన నేలలో ఉదజని సూచిక, స్థూల, సూక్ష్మ పోషకాల లభ్యత ఎంతమేర ఉందనే విషయాలు తెలుస్తాయన్నారు. దానిని బట్టి రైతులు విచ్చలవిడిగా రసాయనిక ఎరువులు మరియు పురుగుమందుల వాడకం తగ్గించి మట్టి పరీక్షల ఆధారంగా వచ్చిన ఫలితాలకు అనుగుణంగా తగు మోతాదులోనే రసాయనిక ఎరువులు మరియు పురుగు మందులు వాడుకోవచ్చని, తద్వారా రైతులకు పెట్టుబడి తగ్గడమే గాక, మంచి నాణ్యమైన దిగుబడులు వస్తాయని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు, ఉద్యానవన అధికారి రమేష్, మండలంలోని వీఏఏలు, వీహెచ్ఏలు, ఎంపిఇఒలు, రైతులు పాల్గొన్నారు.


మట్టి నమూనాలు స్వీకరిస్తున్న దృశ్యం

మహారాజశ్రీ ఒంగోలు ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టులో
MVOP NO : 227/2023

దాకా శేషమ్మ వగైరా .... పిటిషనర్లు
వర్సెస్
S.వెంకట శివప్రసాద్ వగైరా ....రెస్పాండెంట్లు

To
R2)
M.సజ్జద్ ఆలీ, తండ్రి మన్సూర్ అలీ, ఇంటి నెంబర్ 1-203-P-128, పూల సుబ్బయ్య కాలనీ,మార్కాపురం (గ్రామం మరియు మండలం)ప్రకాశం జిల్లా అనువారికి

పై నెంబర్ పిటిషను పై పిటిషనర్లు నష్టపరిహారము నిమిత్తం మీ మీద మరియు మరికొందరి మీద దాఖలు చేయగా మీ నోటీసు నిమిత్తం తేది 21-06-2024 వాయిదా అయి ఉన్నది సదరు విషయంపై మీకు ఎలాంటి ఆక్షేపణలు ఉన్నయెడల సదరు తేదీన ఉదయం 10:30 కి పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకునేది లేనియెడల మీ పరోక్షమునందు విచారించి తీర్మానించ బడునని తెలుసుకునేది

వాయిదా తేది : 21.06.2024 ఇట్లు
ఇనకొల్లు వెంకటేశ్వర్లు
చక్కా బాలచెన్నయ్య
పిటిషనర్ల తరపు న్యాయవాదులు
ఒంగోలు

మహారాజశ్రీ గౌరవనీయులైన 1వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
MVOP : 189/2018

దాసరి విజయకుమార్ .... పిటిషనరు
మరియు
నీలకంఠం వెంకట సుబ్బారావు మరి ఒకరు ... రెస్పాండెంట్స్

To
ఒకటవ రెస్పాండెంట్
నీలకంఠం వెంకట సుబ్బారావు, తండ్రి సాంబశివరావు వయస్సు 35 సంవత్సరాలు హిందూ లారీ డ్రైవర్ నెం.AP27W1456,కారంచేడు గేటు దగ్గర, విజిలి పేట,చీరాల.

పై MVOP189/18, దావాలో ఒకటవ ప్రతివాది అయి ఉన్నారు మీకు ఎన్ని పర్యాయములు కోర్టు ద్వారా నోటీసులు పంపిననూ మీరు తీసుకొనక తిప్పి పంపుచున్నారు. కావున కోర్టు వారు ఉత్తర్వుల మేరకు మీకు వాయిదా తేది:20-06-2024 వేసి ఉన్నారు కావున ఆరోజు ఉదయం 10 గంటల 30 నిమిషాలకు పై కోర్టులో మీరు గాని మీ తరపు వకీలు ద్వారా గాని హాజరై మీ యొక్క ఆక్షేపణలను తెలుపుకొనవలెను లేనియెడల మీ పరోక్షమున తీర్మానింపబడునని ఈ నోటీసు ద్వారా తెలియపరచ డమైనది

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
షేక్ హుజూతుల్లా @ బుజ్జి
పిటిషనరు తరపు అడ్వకేట్,
ఒంగోలు

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS:: GUNTUR
Dispute No.:59 /2023

Between:
M/s Kalpataruvu Chits India Pvt.Ltd., Rep by its Foreman S. Srinivasa Reddy ...Disputant
And
Gundapaneni Venu Babu & Others ...Opponents

To
Opp.No-4: Devarapalli Murali Kirshna Reddy, S/o. Krishna Reddy, Lecturer in Maths, Narayana Junior College, Mangamur Road, Near Panchamukha Anjaneya Swamy Temple, Ongole(Po), Prakasam (Dt).

Please take notice that the above dispute is filed against opponents for Recovery of amount .The same is posted to Dt: 30-07-2024 for the appearance of you before the Deputy Registrar of Chits Office District Registrar, Guntur @ 10-30 AM. If you fail to attend the office of Deputy Registrar of Chits on that day the matter will be heard and decided exparte basis on the material available.

(By order of the Deputy Registrar of Chits)
Kalyanam Krishna Murthy, Advocate for Disputant, Guntur.

ప్రజలు వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ప్రస్తుత వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలకుండా ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని వెంకటాద్రిపాలెం ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ వి కోటానాయక్ సూచించారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రజలకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సూచించిన జాగ్రత్తలను వివరించారు. గ్రామాలలో అంటువ్యాధులు ప్రబలకుండా పలు కీలక సూచనలు చేశారు. ప్రస్తుత వర్షాకాలంలో పల్లెటూర్లలో పారిశుధ్య లోపం వల్ల డెంగ్యూ, మలేరియా, మెదడువాపు, చికున్ గున్యా, బోద కాలు తదితర వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని హెచ్చరించారు. ముఖ్యంగా దోమల వల్ల ఈ వ్యాధులు ఎక్కువగా ప్రబలే అవకాశం ఉన్నందువల్ల దోమల నివారణకు చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. దోమల నివారణ కోసం వైద్య ఆరోగ్యశాఖ ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజలను అప్రమత్తం చేస్తోందన్నారు. నివాస ప్రాంతాలలో నీరు నిలవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నీరు నిలవ ఉండే ప్రాంతాలను ఇసుక మట్టితో కప్పివేయాలని ఆయన తెలిపారు. వేస్ట్ ఆయిల్‌తో తడిపిన రంపపు పొట్టును కూడా వేయవచ్చన్నారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి ప్రతి ఒక్కరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. దోమలు వ్యాప్తి చెందకుండా వేస్ట్ ఆయిల్, డీజిల్, కిరోసిన్ వంటి ద్రావణాలను గుంటలలో పిచికారి చేయాలని చెప్పారు. సాయంత్రం వేళల్లో దోమలు ఇంటిలోకి ప్రవేశించకుండా కిటికీలను మూసివేయాలన్నారు. అలాగే దోమలు ప్రవేశించకుండా మెష్‌లను ఏర్పాటు చేసుకోవాలన్నారు.


మాట్లాడుతున్న వైద్యాధికారి కోటా నాయక్

కలుషిత ఆహారానికి దూరంగా ఉండాలి..

ముఖ్యంగా అంటువ్యాధులు ప్రబలకుండా ఉండాలంటే ప్రజలు కలుషిత నీరు, ఆహారానికి దూరంగా ఉండాలని సూచించారు. వేడిగా ఉన్నప్పుడే ఆహారాన్ని తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి మేలు జరుగుతుందన్నారు. తాగునీరు కూడా కాచి వడబోసి చల్లార్చి తాగడం ద్వారా మంచి ఉపయోగాలు ఉంటాయని ఆయన తెలిపారు. డెంగ్యూ, మలేరియా తదితర వ్యాధి లక్షణాలు కనబడితే ప్రారంభ దశలోనే సమీప ఆరోగ్య కేంద్రానికి వెళ్లడం ద్వారా వ్యాధి తీవ్రత పెరగకుండా నిరోధించవచ్చన్నారు. వెంకట్రాదిపాలెం ప్రభుత్వ వైద్యశాల పరిధిలో ప్రజలకు తాము ఎల్లవేళలా అందుబాటులో ఉండి ఆరోగ్య సంరక్షణకు కృషి చేయనున్నట్లు చెప్పారు.

నోటీసు

అండర్ ఆర్డర్ 5 రూల్ 5 ఆఫ్ సి.పి.సి., మహారాజశ్రీ చీరాల సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.యస్.నెం.22/2011

రామనాథం మల్లిఖార్జునరావు ...వాది
మరియు
మారం వెంకయ్య (లేటు) మరియు యితరులు ... ప్రతివాదులు

డి4): మారం లలిత తండ్రి (లేటు) వెంకయ్య, రామాలయం వీధి, నివాసము బెస్తపాలెం, చీరాల మునిసిపాలిటీ.
డి5): మారం కళ్యాణి తండ్రి (లేటు) వెంకయ్య, రామాలయం వీధి, నివాసము బెస్తపాలెం, చీరాల మునిసిపాలిటీ.

పై నెంబరు దావాలో మీరు దావా సమన్సు తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నందువలన మీకు ఇందువిషయమై ఆక్షేపణలున్న 2024 సంవత్సరము జూన్ నెల 28వ తారీఖున పగలు 10.30గంటలకు ఖద్దునగాని, వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై కోర్టు వారితో మనవి చేసుకోవలసిది. లేనియెడల సదరు విషయమై నీ పరోక్షమున విచారించి తీర్మానము చేయుదురని తెలియజేయడమైనది.

// కోర్టు వారి అనుమతితో //

స్థలం : చీరాల
తేది : 11-06-2024

Guntupalli Srinivasulu
B.A., P.G.D.H.R.M., L.L.B., ADVOCATE
Kamakshamma Temple Street
PAPARAJUTHOTA, CHIRALA -523 155.

నోటీసు

అండర్ ఆర్డర్ 5 రూల్ 5 ఆఫ్ సి.పి.సి., మహారాజశ్రీ చీరాల సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.యస్.నెం.155/2011

రామనాథం మల్లిఖార్జునరావు ...వాది
మరియు
మారం వెంకయ్య (లేటు) మరియు యితరులు ... ప్రతివాదులు

డి4): మారం లలిత తండ్రి (లేటు) వెంకయ్య, రామాలయం వీధి, నివాసము బెస్తపాలెం, చీరాల మునిసిపాలిటీ.
డి5): మారం కళ్యాణి తండ్రి (లేటు) వెంకయ్య, రామాలయం వీధి, నివాసము బెస్తపాలెం, చీరాల మునిసిపాలిటీ.

పై నెంబరు దావాలో మీరు దావా సమన్సు తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నందువలన మీకు ఇందువిషయమై ఆక్షేపణలున్న 2024 సంవత్సరము జూన్ నెల 28వ తారీఖున పగలు 10.30 గంటలకు ఖద్దునగాని, వకీలు ద్వారాగాని పై కోర్టులో హాజరై కోర్టు వారితో మనవి చేసుకోవలసిది. లేనియెడల సదరు విషయమై నీ పరోక్షమున విచారించి తీర్మానము చేయుదురని తెలియజేయడమైనది.

// కోర్టు వారి అనుమతితో //

స్థలం : చీరాల
తేది : 11-06-2024

Guntupalli Srinivasulu
B.A., P.G.D.H.R.M., L.L.B., ADVOCATE
Kamakshamma Temple Street
PAPARAJUTHOTA, CHIRALA -523 155.

నోటీసు

అండర్ ఆర్డర్ 5 రూల్ 5 ఆఫ్ సి.పి.సి., మహారాజశ్రీ చీరాల సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.యస్.నెం.39/2011

రామనాథం మల్లిఖార్జునరావు ...వాది
మరియు
మారం వెంకయ్య (లేటు) మరియు యితరులు ... ప్రతివాదులు

డి4): మారం లలిత తండ్రి (లేటు) వెంకయ్య, రామాలయం వీధి, నివాసము బెస్తపాలెం, చీరాల మునిసిపాలిటీ.
డి5): మారం కళ్యాణి తండ్రి (లేటు) వెంకయ్య, రామాలయం వీధి, నివాసము బెస్తపాలెం, చీరాల మునిసిపాలిటీ.

పై నెంబరు దావాలో మీరు దావా సమన్సు తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నందువలన మీకు ఇందువిషయమై ఆక్షేపణలున్న 2024 సంవత్సరము జూన్ నెల 28వ తారీఖున పగలు 10.30 గంటలకు ఖద్దునగాని, వకీలు ద్వారాగాని పై కోర్టులో హాజరై కోర్టు వారితో మనవి చేసుకోవలసిది. లేనియెడల సదరు విషయమై నీ పరోక్షమున విచారించి తీర్మానము చేయుదురని తెలియజేయడమైనది.

// కోర్టు వారి అనుమతితో //

స్థలం : చీరాల
తేది : 11-06-2024

Guntupalli Srinivasulu
B.A., P.G.D.H.R.M., L.L.B., ADVOCATE
Kamakshamma Temple Street
PAPARAJUTHOTA, CHIRALA -523 155.

అధ్వానంగా పట్టణ పారిశుధ్యం

ప్రధాన రహదారిపై ప్రవహిస్తున్న మురుగు నీరు ● ఇబ్బంది పడుతున్న ప్రజలు

ప్రజాశక్తి-పొదిలి

పొదిలి పట్టణంలో నగర పంచాయతీ పారిశుధ్యం రోజురోజుకూ అధ్వానంగా మారుతోంది. ఎక్కడికక్కడ కాలువలు మూసుకుపోవడంతో మురుగునీరు ప్రధాన రహదారిపై ప్రవహిస్తోంది. ఆర్టీసి బస్టాండ్ వద్ద మురుగు కాలువలు రెండు చోట్ల పూర్తిగా మూసుకుపోవడంతో గత వారం 10 రోజులుగా ఈ మురుగు నీరంతా ప్రధాన రహదారి మీద పారుతూ దుర్గంధం వెదజల్లుతోంది. ఆర్టీసీ బస్టాండ్ వద్ద నుంచి తెలుగు బాప్టిస్ట్ చర్చి ఎదురుగా ఉన్న చప్టా వరకు రహదారి మొత్తం మురుగునీటి వాసనతో నిండిపోవడంతో పాదచారులు, వాహన చోదకులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. మురుగునీరు రోడ్డుమీద ప్రవహిస్తూ ఉండడంతో పాటు వాహనాల రాకపోకల సందర్భంగా ఆ నీరు ప్రజల మీద పడుతుండడంతో తీవ్ర అసంతృప్తి, ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కార్మికులు కాలువకు అడ్డుపడిన వాటిని తొలగించేందుకు చేస్తున్న ప్రయత్నాలు విఫలవుతున్నాయి. ప్రజలు అధికారులను విమర్శిస్తున్నా, దీనికి కారణమైన ఆర్టీసీ యాజమాన్యం, పక్కనే ఉన్న కొందరు దుకాణాల యజమానులు పంచాయతీ సిబ్బందికి సహకరించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఆర్టీసీ బస్టాండ్ అవుట్ గేట్ నుంచి రహదారికి ఎడమ వైపు మురుగు కాలువలు ఆక్రమించి నిర్మించిన మెట్లు, ఇతర కట్టడాలను తొలగించి తమకు సహకరిస్తే మురుగునీరు సక్రమంగా పారేందుకు చర్యలు తీసుకుంటామని నగర పంచాయతీ అధికారులు అంటున్నారు. సామాజిక మాధ్యమాలలో వస్తున్న ఈ సమస్యపై నగర పంచాయతీ కమిషనర్ మంగళవారం ఆర్టీసి అధికారులకు తెలిపారు. అదే విధంగా మురుగు కాలువపై కట్టడాలు నిర్మించిన దుకాణాల యజమానులు, ఇతర వ్యాపార సంస్థల వారికి వాటిని తొలగించాలని సూచించారు. భౌగోళికంగా పొదిలి కేంద్రంగా ప్రతినిత్యం వేలాది వాహనాలు రాకపోకలు సాగిస్తున్న సందర్భంగా ఎన్నో వాహనాలకు, చోదకులకు, పట్టణ ప్రజలకు తీవ్ర అసౌకర్యంగా ఉన్న ఈ రహదారిపై మురుగునీరు బయటకు ప్రవహించకుండా ఉండేందుకు పంచాయతీ వారికి సహకరించి తమ ఆక్రమణను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. పొదిలి నగర పంచాయతీ అధికారులకు సవాలుగా మురుగు కాలువలు ఆక్రమించి కట్టడాలు నిర్మించిన దుకాణాల యజమానులు, వ్యాపార సంస్థల తీరుపై సర్వత్రా నిరసన వ్యక్తం అవుతోంది. ప్రతిరోజూ ఈ సమస్య పరిష్కారం కోసం కార్మికులు పడే కష్టాన్ని గుర్తించని వ్యాపార సంస్థల యజమానులు నగర పంచాయతీ అధికారుల హెచ్చరికలను పట్టించుకోకపోవడంతో పొదిలి పట్టణ ప్రజలతో పాటు వాహన చోదకులు మురుగునీటితోనే సహవాసం చేస్తున్నారు.




ఆర్టీసి అవుట్ గేట్ వద్ద కాలువ పూడిక తీతకు ప్రయత్నిస్తున్న కార్మికులు, దుకాణాల వద్ద నీరు పోయేందుకు ప్రయత్నిస్తున్న కార్మికులు



కాలువలు పూడి మురుగునీరు రోడ్డు మీదకు వస్తున్న దృశ్యం



ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న ఛైర్మన్ ఏవి రమణారెడ్డి

ఏపి ఈఏపి సెట్‌లో

'శ్రీ సరస్వతి' విజయదుందుభి

సాకేత్ సాయిరామ్‌కి స్టేట్ 425 ర్యాంకు ● అభినందించిన యాజమాన్యం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఏపీ ఈఏసి సెట్-2024 ఫలితాలలో శ్రీ సరస్వతి విద్యాసంస్థల విద్యార్థులు విజయ దుందుభి మోగించారు. స్థానిక పేర్నమిట్టలో కొత్తగా ఏర్పాటు చేసిన శ్రీ సరస్వతి ఆదర్శ ఐఐటి, నీట్ క్యాంపస్ ఆవరణలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో శ్రీ సరస్వతి విద్యాసంస్థల చైర్మన్ ఏవి రమణారెడ్డి మాట్లాడుతూ ఏపి ఈఏసి సెట్ 2024 ఫలితాలలో సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలు సాధించినట్లు పేర్కొన్నారు. తమ విద్యార్థులు కె.సాకేత్ సాయిరాం రాష్ట్రస్థాయిలో 425 ర్యాంకు, ఆర్. చంద్రవిహారిక 1,076వ ర్యాంక్, కె గోపీచంద్ 1,275వ ర్యాంక్, ఎన్ ఇంద్రసేనా రెడ్డి 1,592వ ర్యాంక్ సాధించారన్నారు. రెండు వేల లోపు ర్యాంకులను నలుగు రు విద్యార్థులు, 10 వేల లోపు ర్యాంకులను 32 మంది, 20 వేల లోపు ర్యాంకులను 89 మంది విద్యార్థులు సాధించారన్నారు. జెఇఇ మెయిన్స్, జెఇఇ అడ్వాన్స్‌డ్, ఇంటర్ పరీక్షా ఫలితాలలో తమ విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించ టం ఆనందంగా ఉందన్నారు. రాష్ట్రస్థాయిలో శ్రీ సరస్వతి విద్యా సంస్థలకు గుర్తింపు తీసుకు రావటానికి సహకరించిన విద్యార్థులు, వారి తల్లి దండ్రులు, ఫలితాలు సాధించటానికి కృషి చేసిన డైరెక్టర్లు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో శ్రీ సరస్వతి విద్యా సంస్థల డైరెక్టర్స్ ఏ గణేష్‌రెడ్డి, ఏ గంగా శంకర్‌రెడ్డి, సిఈఓ ఎన్‌వి సురేష్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే తాట తీస్తాం: ఎస్ఐ

ప్రజాశక్తి-పుల్లలచెరువు

గ్రామాల్లో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారినైన వదిలిపెట్టేది లేదని ఎస్ఐ ఎండి ఫిరోజ్ ఫాతిమా హెచ్చరించారు. మంగళవారం గ్రామంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గొడవలు మంచివి కాదని, గొడవల వలన తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని చెప్పారు. గొడవలు చేసుకొని కేసులు పెట్టుకుంటే తీవ్రంగా నష్టపోవడం తప్ప దానివల్ల ఒరిగే ప్రయోజనం శూన్యమని ఆమె తెలిపారు. అనవసరంగా గొడవలు చేస్తే రౌడీషీట్ కూడా తెరుస్తామని హెచ్చరించారు. అనుమతి లేకుండా గ్రామంలో ఎలాంటి కార్యక్రమాలు జరపవద్దని ఆమె హెచ్చరించారు.

సికిల్ సెల్ ఎనీమియాకు మెరుగైన చికిత్స

శిక్షణా కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డాక్టర్ డి సురేష్ కుమార్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలో 40 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న ఎస్‌టి ప్రాంత ప్రజలకు సికిల్ సెల్ అనీమియా కిట్స్ ద్వారా పరీక్ష నిర్వహించి అవసరమైన మెరుగైన చికిత్స అందిస్తామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ డి సురేష్‌కుమార్ తెలిపారు. స్థానిక డిఎంహెచ్ఓ సమావేశ మందిరంలో మంగళవారం సికెల్ సెల్ ఎనీమియాపై వైద్య అధికారులు, సిహెచ్ఓ, ఎంఎల్‌హెచ్‌పి, ఏఎన్ఎంలకు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం జిల్లా శిక్షణ నోడల్ అధికారి డాక్టర్ రాహుల్ పర్యవేక్షణలో నిర్వహించారు. ప్రజలందరూ సర్వే సిబ్బందికి సహకరించి 40 సంవత్సరాల లోపు ఎస్‌టి జనాభా కలిగి ఉన్న ప్రాంత ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకొని రక్త పరీక్షలు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ఉప వైద్యాధికారి, ఫ్యామిలీ ఫిజీషియన్ నోడల్ అధికారి డాక్టర్ మాధవీలత, మాస్ మీడియా అధికారి డి శ్రీనివాసులు, ఎపిడిమిక్ సెల్ ఆరోగ్య విస్తరణ అధికారి డివి శ్రీనివాసరావు పాల్గొన్నారు.



శిక్షణా కార్యక్రమంలో మాట్లాడుతున్న డాక్టర్ రాహుల్

కోతకు గురైన వాగుమడుగు-గనివెనపాడు రోడ్డు

ప్రజాశక్తి-కొనకనమిట్ల

మండలంలోని వాగుమడుగు-గనివెనపాడు రహదారి ఇటీవల కురిసిన వర్షాలకు కోతకు గురైంది. దీంతో ఆయా గ్రామాల ప్రజలు అవస్థలు పడుతున్నారు. అసలే ఆ రోడ్డులో అడుగడుగునా గుంతలు ఏర్పడ్డాయి. ఆ రోడ్డులో ప్రయాణం చేయాలంటే నరకమేనని ఆయా గ్రామ ప్రజలు రోదిస్తున్నారు. నిత్యం ఆయా గ్రామాల నుంచి మండల కేంద్రానికి రాకపోకలు సాగించాల్సి వస్తోంది. ద్విచక్ర వాహనం మీద రావాలంటే పంచర్ పడాల్సిందే. ఆ దారిలో కాలినడకన నడవాలంటే నానా ఇబ్బందులూ పడాల్సిందేనని పాదచారులు అంటున్నారు. రాత్రి సమయాలలో ప్రయాణం చేయాలంటే తమ బాధలు దేవుడికే ఎరుకని ఆయా గ్రామస్తులు వాపోతున్నారు. రహదారి గురించి పలుమార్లు పాలకులకు, అధికారులకు విన్నవించుకున్నా పట్టీపట్టనట్టు వ్యవహరిస్తున్నారని చెబుతున్నారు. ఒకసారి అధికారులు ఈ రోడ్డు వైపు చూస్తే గాని తమ బాధలు వారికి తెలుస్తాయని గ్రామస్తులు అంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చొరవ తీసుకొని కోతకు గురైన చెప్టాను తిరిగి నిర్మించి, రహదారిని అభివృద్ధి చేసి రెండు గ్రామాల ప్రజల ఇబ్బందులను తొలగించాలని వారు కోరుతున్నారు.



కోతకు గురై దెబ్బతిన్న రోడ్డు

పొగాకు కిలో అత్యధిక ధర రూ.330

ప్రజాశక్తి-సంతనూతలపాడు

మండలంలోని పేర్నమిట్ట పరిధిలోనున్న ఒంగోలు 1వ పొగాకు వేలం కేంద్రానికి మంగళవారం చీమకుర్తి క్లస్టర్ రైతులు 1160 బేళ్లను అమ్మకానికి తీసుకొచ్చారు. వాటిలో 1085 బేళ్లు కొనుగోళ్లు జరిగాయి. వివిధ కారణాలతో 76 బేళ్లను తిరస్కరించారు. కిలో అత్యధిక ధర రూ.330 పలుకగా అత్యల్ప ధర రూ.205 పలికింది. సరాసరి కిలో ధర రూ.304.98 పలికింది. వేలంలో 32 కంపెనీలు పాల్గొన్నాయి. వేలాన్ని వేలం కేంద్రం నిర్వహణాధికారి ఎం రవికాంత్ నిర్వహించారు.

తాటిచెర్లలో క్రికెట్ టోర్నమెంట్

ప్రజాశక్తి-కొమరోలు

ప్రకాశం జిల్లా కొమరోలు మండలం తాటిచెర్లలో మంగళవారం గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి ఆశీస్సులతో ఏర్పాటు చేసిన మేఘ సమ్మర్ క్రికెట్ టోర్నమెంట్‌ను కొమరోలు మండల టిడిపి అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ రిబ్బన్ కట్ చేసి లాంచనంగా ప్రారంభించారు. టోర్నమెంట్ విజేతలకు ప్రథమ బహుమతి బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ ఆర్థిక సహకారంతో రూ.20 వేలు, ద్వితీయ బహుమతిగా తాటిచెర్ల మోటుకు చెందిన భాగ్యంనాయుడు ఆర్థిక సహకారంతో రూ.15 వేలు, తృతీయ బహుమతిగా డైరెక్టర్ మారే చైతన్య ఆర్థిక సహకారంతో రూ.10 వేలు ప్రదానం చేయనున్నట్లు ఆర్గనైజర్లు ఎం ఆది, ఎం నరసింహ, ఎం రెబల్ తెలిపారు. టోర్నమెంట్‌కు వాల్మీకి నగర్ యూత్ 5 వేల రూపాయల ఆర్థిక సహకారంతో అన్నదాన కార్యక్రమం, బోగోలు పెద్ద పోలయ్య రూ.5 వేల ఆర్థిక సహకారంతో మంచినీటి సౌకర్యం, పందరబోయిన భూపాల్ యాదవ్ ఆర్థిక సహకారంతో గ్రౌండ్ సౌకర్యం, నందు ఫ్యాన్సీస్ రూ.5 వేల ఆర్థిక సహకారంతో టోర్నమెంట్‌కు అవసరమైన ఆట పరికరాలు, నాగిరెడ్డిపల్లె భూపాల్ సప్లయర్స్ సహకారంతో సప్లయర్స్‌కు సంబంధించిన సామగ్రి చేకూరుస్తున్నట్లుగా వారు తెలిపారు.

పట్టు నిలుపుకున్న అశోక్‌రెడ్డి

ప్రజాశక్తి-గిద్దలూరు



2024 సార్వత్రిక ఎన్నికలలో ముత్తుముల అశోకరెడ్డి పట్టు నిలుపుకున్నారు. వైసీపీతో పోటీపడి ఎట్టకేలకు విజయ శిఖరాన్ని అందుకున్నారు. గత ఎన్నికలలో ఓటమి చూసిన అశోక్‌రెడ్డి గత ఐదు సంవత్సరాలుగా ప్రజల చెంతనే ఉంటూ ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ తనదైన శైలిలో ముద్ర వేసుకున్నారు. ఆయన కష్టానికి ఫలితం లభించి చివరికి గెలుపును సాధించారు.

రెండు దశాబ్దాల తర్వాత టిడిపి విజయం

గిద్దలూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం తర్వాత 1985లో పిడతల రంగారెడ్డి టిడిపి నుంచి విజయం సాధించగా మరల 1994లో టిడిపి నుంచి పిడతల రాంభూపాల్ రెడ్డి విజయం సాధించారు. ఆ తరువాత 1999లో పిడతల విజయ్ కుమార్‌రెడ్డి టిడిపి నుంచి విజయం సాధించగా ఆయన మరణానంతరం 2000 సంవత్సరం ఉప ఎన్నికల్లో ఆయన సతీమణి పిడతల సాయి కల్పనారెడ్డి విజయం సాధించారు. ఆ తర్వాత రెండు దశాబ్దాలుగా గిద్దలూరు నియోజకవర్గంలో టిడిపి జెండా ఎగరలేదు. 2024లో సైతం కాంగ్రెస్ గడ్డగా ఉన్న గిద్దలూరులో వైసిపి జెండా తప్ప ఇంకో జెండా ఎగరకూడదని, నియోజకవర్గంలో మరోసారి పట్టు నిలుపుకోవాలని వైసిపి శాయశక్తులా ప్రయత్నించినప్పటికీ వారి ప్రయత్నాలన్నింటినీ అశోక్ రెడ్డి ఎదుర్కొన్నారు. ఎట్టకేలకు 2024లో విజయం సాధించి టిడిపి జెండాను గిద్దలూరులో ఎగరవేశారు.

పట్టు సాధించిన వేళ

ముత్తుముల అశోక్‌రెడ్డి గత ఎన్నికల్లో 81 వేల పైగా ఓట్లతో ఓటమి చవిచూసినా ఆయన ఈ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి కుందూరు నాగార్జునరెడ్డిపై 973 ఓట్ల మెజారిటీతో గిద్దలూరు నియోజకవర్గంలో తెలుగుదేశం సత్తా చాటారు. 2014లో ఎమ్మెల్యేగా గెలిచిన ఆయన నియోజకవర్గాన్ని అభివృద్ధిలోకి తీసుకొచ్చిన వ్యక్తిగా ప్రజలలో పేరుంది. 2024 విజయంతో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేయడమే ధ్యేయంగా పని చేస్తారని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

ప్రజలకు అండగా నిలవాలి

అన్నా రాంబాబుకు మాజీ సిఎం జగన్ సూచన

ప్రజాశక్తి-మార్కాపురం

మంచి చేశాము.. కానీ ఏదో తప్పు జరిగింది.. ప్రజల తీర్పును గౌరవించాలి.. ప్రజలకు మనం అండగా నిలబడాలి.. అని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సూచించారు. మంగళ వారం తాడేపల్లిలో జగన్‌తో జరిగిన సమీక్షలో మార్కాపురం వైసిపి ఇన్‌చార్జి అన్నా వెంకటరాంబాబు పాల్గొన్నారు. పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలు, నాయకులకు మనం అండగా నిలబడాలని అన్నారు. వారికి ఎలాంటి కష్టమొచ్చినా భరోసా కల్పించాలని కోరారు. మార్కాపురం నియోజకవర్గంలో ఓటమికి గల కారణాలపై చర్చించినట్లు తెలిసింది.



సమావేశం సందర్భంగా మాజీ సిఎం జగన్‌తో మాజీ ఎమ్మెల్యే అన్నా

సైనికులకు సహకారమందిస్తాం

ప్రజాశక్తి-గిద్దలూరు

సైనికులకు, మాజీ సైనికులకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తామని ఆంధ్ర, తెలంగాణ సబ్ ఏరియా జీఓసీ మేజర్ జనరల్ రాకేష్ మనోజ్ అన్నారు. పట్టణంలోని సైనిక వైద్యశాల, సైనిక క్యాంటిన్లను ఆయన మంగళవారం పరిశీలించారు. అనంతరం సైనికులు, మాజీ సైనికులతో సమావేశమై వారి సమస్యలను తెలుసుకున్నారు. మాజీ సైనికులు మాట్లాడుతూ పట్టణంలో శాశ్వత సైనిక వైద్యశాల ఏర్పాటు కోసం త్వరగా నిధులు మంజూరు చేయించాలని, అలాగే సైనిక క్యాంటిన్ సామర్థ్యాన్ని పెంచాలని తదితర సమస్యలు విన్నవించారు. వాటన్నింటినీ త్వరలో పరిష్కారమయ్యేలా చూస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జ్ కల్నల్ ఓం ప్రకాష్, లెఫ్టినెంట్ కల్నల్ వినోద్ కన్వాన్, సైనికులు, మాజీ సైనికులు పాల్గొన్నారు.



మాజీ సైనికులతో మాట్లాడుతున్న జీఓసీ మేజర్ జనరల్ రాకేష్ మనోజ్



మాగుంటతో కొనకనమిట్ల టిడిపి నాయకులు

మాగుంటను కలిసిన టిడిపి నాయకులు

ప్రజాశక్తి-కొనకనమిట్ల

ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డిని టిడిపి కొనకనమిట్ల మండల నాయకు లు మంగళవారం ఒంగోలులోని పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి శు భాకాంక్షలు తెలియజేశారు. మాగుంటను కలిసిన వారిలో టిడిపి మండల కన్వీనర్ మూరబోయిన బాబురావు, గొట్లగట్టు సర్పంచ్ పెరికె సుఖదేవ్, మండల నాయకులు కనకం నరసింహారావు, కోనంకి సాల్మన్, కిలారి బొంతయ్య, మువ్వ కాటమరాజు ఉన్నారు.

ఎల్ఐసి మేనేజర్‌గా గోపాల్

ప్రజాశక్తి-పొదిలి

పొదిలి జీవిత బీమా సంస్థ బ్రాంచి మేనేజర్‌గా ఇ గోపాల్ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న బి వెంకటస్వామి బదిలీపై ఇంకొల్లు బ్రాంచికి వెళ్లగా నెల్లూరు డివిజన్ ఆఫీస్‌లో పనిచేస్తున్న గోపాల్ ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్థ అభివృద్ధితో పాటు ఖాతాదారులకు మెరుగైన సేవలు అందిస్తామని, ఏజెంట్లకు అన్నివిధాలా సహకరిస్తామని అన్నారు.



బాధ్యతలు స్వీకరిస్తున్న గోపాల్

సచివాలయ వ్యవస్థలో

మార్పు వచ్చేనా?

- వైసిపి పాలనలో నిర్వీర్యం
- సక్రమంగా అమలు కాని పథకాలు

ప్రజాశక్తి-పుల్లలచెరువు

గత వైసిపి ప్రభుత్వం సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చి ప్రజలకు అందుబాటులో ఉండాలని కోరింది. కానీ ఆ వ్యవస్థే వైసిపి కొంప ముంచిందని జనం చెప్పుకుంటున్నారు. ఈ ఎన్నికలలో నారా చంద్రబాబు నాయుడు తాము గెలిస్తే సచివాలయ వ్యవస్థను కొనసాగిస్తానని, వాలంటీర్లకు పదివేల రూపాయలు నెలకు ఇస్తామని వాగ్దానం చేశారు. కాగా సచివాలయ వ్యవస్థలో మార్పులు ఉంటాయన్న సమాచారం అందుతోంది. వాలంటీర్ల వ్యవస్థ, సచివాలయ వ్యవస్థ, ప్రజలకు అను కూలంగా ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని, పనిచేయలేని వాలంటీర్లను వెంటనే తొలగించాలని నిర్ణయిస్తున్నట్టు సమాచారం. ప్రజలకు పనిచేయలేని వారిని నియమించి ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకురాకూడదన్న ఆలోచనలో ఉన్నట్టు తెలుస్తోంది. గత ప్రభుత్వం పుల్లలచెరువు మండలంలో పదో తరగతి పాస్ కాని వారైనా తమ కార్యకర్తలు అయితే వాలంటీరు ఉద్యోగం ఇచ్చారు. అలాంటి కొందరు జగన్ ప్రభుత్వానికి మంచిపేరు తేకపోగా ఇది ఒక తహశీల్దారు ఉద్యోగం అన్నట్లు మండలంలో లంచావతారమెత్తి ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకువచ్చారన్న వ్యాఖ్యానాలు వినిపిస్తున్నాయి. మరికొందరు వాలంటీర్లు విధినిర్వహణలో డుమ్మా కొడుతూ వారు సొంత ప్రయోజనాల కోసమే వ్యవహరించి ప్రజల అవసరాలు తీర్చలేదనే విమర్శలున్నాయి. సచివాలయాల్లో ప్రజలకు ఏ పనీ చేయకుండా చుక్కలు చూపించారనే అభిప్రాయమూ ప్రజల్లో మెండుగా ఉంది. కాయ్ రాజా కాయ్ అంటూ ప్రభుత్వ పథకాలు కావాలా? 'డబ్బు కొట్టు.. పథకం పట్టు' అన్నట్లు కొందరు సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు వ్యవహరించినట్లు పలు సచివాలయ పరిధిలో ప్రజల నుంచి విమర్శలున్నాయి. టెన్త్ క్లాస్ పాస్ కాని వారికి కూడా వాలంటీర్ పోస్టు ఇచ్చి జగన్ ప్రభుత్వం ఇంత ఘోరంగా ఓడిపోవడానికి కారణమయ్యారని ఆ పార్టీ నాయకులు అంటున్నారు. అయితే రానున్న చంద్రబాబు ప్రభుత్వం సచివాలయంలో పనిచేస్తున్న ఉద్యోగుల, వాలంటీర్ల క్వాలిఫికేషన్ ఏంటి? వారు ఎంత వరకు చదివారు? అనే విషయాలను పరిశీలించి ఇంటర్మీడియట్, డిగ్రీ పాసైన వారికి సచివాలయంలో ఉద్యోగం, వాలంటీర్లుగా ఇస్తే పరిస్థితి కొంత మెరుగవుతుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. సిబ్బంది అంతా ప్రజలకు అందుబాటులో ఉండాలని, అవినీతి లేని సచివాలయాలను నిర్మించాలనే విధానంతో వ్యవహరిస్తే మంచి ఫలితాలు వస్తాయని అంటున్నారు. సచివాలయ వ్యవస్థ అన్ని కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరవేసినప్పుడే మంచిపేరు వస్తుందని రాజకీయ విశ్లేషకులు, పలువురు వ్యక్తులు స్థానికంగా చర్చించుకుంటున్నారు. మరి కొత్తగా ఏర్పడనున్న చంద్రబాబు ప్రభుత్వం సచివాలయ వ్యవస్థలో మార్పులు తీసుకొచ్చి జగన్ ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్ది గాడిలో పెట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.



సచివాలయం



టంగుటూరులో వేలం నిర్వహిస్తున్న నిర్వహణాధికారి శ్రీనివాసరావు

1070 పొగాకు బేళ్లు కొనుగోలు

ప్రజాశక్తి-టంగుటూరు

టంగుటూరు పొగాకు వేలం కేంద్రంలో మంగళవారం 1070 బేళ్లను కొనుగోలు చేసినట్లు వేలం నిర్వహణాధికారి అట్లూరి శ్రీనివాసరావు తెలిపారు. బోర్డు పరిధిలోని తూర్పునాయుడుపాలెం, కాకుటూరివారిపాలెం గ్రామాలకు చెందిన రైతులు వేలం కేంద్రానికి 1083 బేళ్లను అమ్మకానికి తీసుకొచ్చారు. అందులో 1070 బేళ్లను కొనుగోలు చేశారు. వివిధ కారణాలతో 113 బేళ్లను తిరస్కరించారు. మంగళవారం జరిగిన వేలంలో కిలో పొగాకు అత్యధిక ధర రూ.331, అత్యల్ప ధర రూ.205, సరాసరి ధర రూ.264 పలికిందని తెలిపారు.

ఎంసెట్ ఫలితాల్లో...

అగ్రస్థానంలో 'కమలా' విద్యార్థులు

ప్రజాశక్తి-మార్కాపురం

ఎపి ఎంసెట్ ఫలితాల్లో మార్కాపురంలోని కమలా జూనియర్ కళాశాల విద్యార్థులు మార్కాపురం పట్టణ స్థాయిలో అగ్రస్థానంలో నిలిచారు. వివరాలను ఆ కళాశాల ప్రిన్సిపల్ దేసు సుధాకర్ మంగళవారం తెలిపారు. మెడికల్ విభాగంలో నూతలపాటి దయానా 4,702వ ర్యాంకుతో మార్కాపురం పట్టణంలో మొదటి స్థానంలో నిలిచారు. ఎస్‌కె తేజస్విని 15,001, దూదేకుల ఆయోషా 15,704వ ర్యాంకులు సాధించారు. ఇంజనీరింగ్ విభాగంలో కందుల శ్రీగౌతంరెడ్డి 6,982 ర్యాంకుతో మొదటి స్థానంలో నిలిచారు. యర్రంశెట్టి ప్రణీత్ 8,259, ఎం ఎమేష్‌చంద్ర 11,689వ ర్యాంకులు సాధించారు. అతి తక్కువ మంది కోచింగ్ తీసుకున్న విద్యార్థులతో ఈ ఫలితాలు వచ్చాయని తెలిపారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులకు కమలా విద్యా సంస్థల అధినేత పెనుగొండ పవన్‌కుమార్‌తో పాటు ప్రిన్సిపల్ దేసు సుధాకర్‌లు అభినందించారు.



నూతలపాటి దయానా



కందుల శ్రీగౌతంరెడ్డి

టిడిపి నాయకుల ప్రత్యేక పూజలు


ప్రజాశక్తి-పుల్లలచెరువు

అసెంబ్లీ ఎన్నికల్లో నారా చంద్రబాబు నాయుడు గెలిచి ముఖ్యమంత్రి అవుతుండడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అవుతుండడంతో పుల్లల చెరువు గ్రామంలోని టిడిపి నాయకులు మంగళవారం చౌట పల్లి ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో మొక్కులు తీర్చుకున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా పుల్లలచెరువు ప్రసన్నాంజనేయ స్వామి ఆలయం లో పూజలు చేశారు. కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ పయ్యావుల ప్రసాద్, నాయకులు మేడికొండ లక్ష్మణ, బడిపాటి ఓబులు, మేడికొండ రాధాకృష్ణ, మేడికొండ అనిల్ కుమార్, కొలకలూరి కుమార్, ద్రోణాదుల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పర్సా సత్యనారాయణ

ఆశయాలను కొనసాగిస్తాం..

సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు


మాట్లాడుతున్న ఉమామహేశ్వరరావు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

సిఐటియు ఉద్యమాన్ని నిర్మించటంలో కీలక పాత్ర పోషించిన పర్సా సత్యనారాయణ అశయాలను కొనసాగిస్తామని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు పిలుపునిచ్చారు. ఒంగోలులోని సిఐటియు జిల్లా కార్యాలయంలో కార్మికోద్యమ నేత పర్సా సత్యనారాయణ శత జయంతి సభ మంగళవారం జరిగింది. తొలుత పర్సా సత్యనారాయణ చిత్రపటానికి సిఐటియు సీనియర్ నాయకులు దామా శ్రీనివాసులు పూలమాల వేసి, నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభకు సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కె.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో సిఐటియు ఉద్యమాన్ని నిర్మించటంలో పర్సా సత్యనారాయణ కీలకపాత్ర పోషించారని, రాష్ట్రంలో ట్రేడ్ యూనియన్స్ నిర్మించటంలో దిట్టగా అభివర్ణించారు. సింగరేణి గనులలో పనిచేశారని, 22 సంవత్సరాలు సిఐటియు రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించారన్నారు. అనేక మంది కార్యకర్తలను తీసుకురావటంలో మంచి పాత్ర పోషించారని చెప్పారు. కార్యక్రమంలో సిఐటియు ప్రధాన కార్యదర్శి యం.రమేష్, సిఐటియు జిల్లా కార్యదర్శి గంటెనపల్లి శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు జివి కొండారెడ్డి, పి.కల్పన, యం.అయ్యపరెడ్డి, టి.వెంకటేశ్వరరావు, జి.నాగేశ్వరరావు, పి.శ్రీనివాసరావు, కె.శ్రీనివాసరావు, సిహెచ్ రాంబాబు, సిహెచ్ చిరంజీవి, టి.మహేష్, ఈదర అన్నపూర్ణ పాల్గొన్నారు.

జీవో నెంబర్ 117ను రద్దు చేయాలి

- పాఠశాలల బలోపేతానికి చర్యలు
- మధ్యంతర కౌన్సిల్‌లో యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్ఎస్ ప్రసాద్ పిలుపు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ప్రభుత్వ పాఠశాల వ్యవస్థను విచ్ఛిన్నం చేసిన జీవో నెంబర్ 117ను వెంటనే రద్దు చేయాలని యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్ఎస్ ప్రసాద్ డిమాండ్ చేశారు. ఒంగోలు ఎన్జీవో భవన్‌లో యుటిఎఫ్ ప్రకాశం జిల్లా మధ్యంతర కౌన్సిల్ సమావేశం మంగళవారం జరిగింది. ఎస్‌టిఎఫ్ఐ పతాకాన్ని యుటిఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.శ్రీనివాసరావు యుటిఎఫ్ పతాకాన్ని జిల్లా గౌరవాధ్యక్షులు యస్.రవి ఆవిష్కరించారు. అనంతరం జరిగిన కౌన్సిల్‌కు యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఓ.వి.వీరారెడ్డి అధ్యక్షత వహించారు. సంఘ కార్యకలాపాలను సమీక్షిస్తూ నివేదికను ప్రధాన కార్యదర్శి డి.వీరాంజనేయులు ప్రవేశపెట్టారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ జీవో నెంబర్ 117 ఫలితంగా పాఠశాలలు మూత, ఉపాధ్యాయుల పోస్టుల కుదింపు, సింగిల్ మీడియం తదితర చర్యల వల్ల పాఠశాల వ్యవస్థ ఉనికి కోల్పోయే ప్రమాదం ఏర్పడిందన్నారు. ఉపాధ్యాయులు పాఠశాలల్లో అదనంగా ఒక గంట పనిచేసి పాఠశాలలను బలోపేతం చేయాలన్నారు. ఒకే తరహా సిలబస్‌ను ప్రవేశపెట్టాలని, ఉపాధ్యాయుల పోస్టులు భర్తీచేయాలన్నారు. ప్రతి క్లాసుకు ఒక ఉపాధ్యాయుని నియమించి వారికి బోధనేతర పనులు తప్పించి బోధనకే పరిమితం చేయాలన్నారు. రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ యు.టి.యఫ్ స్వర్ణోత్సవాల సందర్భంగా జరుగుతున్న మధ్యంతర కౌన్సిలింగ్ సభ రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన టిడిపి-జనసేన- బిజెపి కూటమి ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వ విద్యారంగం బలోపేతం చేసే విధంగా ప్రభుత్వ విధానాలు ఉండాలని కోరారు. డిసెంబర్ 14, 15, 16, 17 తేదిలలో కాకినాడలో జరిగే యుటిఎఫ్ స్వర్ణోత్సవ సభలు, విద్యారంగంపై ప్రత్యేక కార్యచరణ తీసుకొస్తాయని ప్రతి యుటిఎఫ్ సభ్యుడు పాఠశాల అభివద్ధికి పాటుపడాలని కోరారు.

పలు తీర్మానాలు ఆమోదం

సమావేశంలో పాఠశాలలు విలీనం రద్దు చేయాలని, 11వ పి.ఆర్.సి బకాయిలు వెంటనే చెల్లించాలని తీర్మానాలు ప్రవేశపెట్టారు. సమావేశంలో జెవివి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామారావు, యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు యస్.రవి, సహాధ్యక్షులు షేక్ అబ్దుల్ హై, సహాధ్యక్షురాలు జి. ఉమామహేశ్వరి, కోశాధికారి యన్.చిన్నస్వామి, ఆడిట్ కమిటీ కన్వీనర్ యం.రాము, జిల్లా కార్యదర్శులు, రాష్ట్ర కౌన్సిలర్స్, జిల్లా కౌన్సిలర్స్, మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, నాయకులు పాల్గొన్నారు.

అక్రమ సస్పెన్షన్ రద్దు చేయాలని నిరసన

స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి తిరుపతిరెడ్డి డిమాండ్

ప్రజాశక్తి - అద్దంకి

ఎపిఎస్ఆర్టీసీ అద్దంకి డిపో ఆవరణలో స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన చేపట్టారు. ఎన్నికల నిబంధనల పేరుతో ఆర్టీసీలో స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ సిహెచ్ సుందరరావును అక్రమంగా సస్పెండ్ చేశారని, ఈ చర్యను నిరసిస్తూ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు డిపో నందు నిరసన వ్యక్తం చేశారు. ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి పి తిరుపతిరెడ్డి, డిపో కార్యదర్శి డిఎవి సుబ్బారావు, డిపో కార్మికులు షేక్ శంషావలి, కె కామేశ్వరరావు, ఎసిహెచ్ అంజయ్య, వైఆర్ కుమార్, బీసీ శేఖర్ పాల్గొన్నారు. ఎస్‌డబ్ల్యుఎఫ్ జిల్లా కార్యదర్శి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ కామ్రేడ్ సుందరయ్య యూనియన్ నాయకులతో కలసి ఆర్టీసీలోని సమస్యలపై చర్చించారని, అది ఎన్నికల నిబంధనలకు సంబంధం లేకపోయినప్పటికీ సస్పెండ్ చేయడం దుర్మార్గమైన చర్యని పేర్కొన్నారు. అక్రమంగా, కక్షపూరితంగా సుందరయ్యను సస్పెండ్ చేశారని అన్నారు. అక్రమ సస్పెన్షన్‌ను రద్దుచేసి బేషరతుగా విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.



నిరసన వ్యక్తం చేస్తున్న ఎస్‌డబ్ల్యుఎఫ్ కార్మికులు

అద్దేపల్లిలో సెల్ టవర్ పనులు నిలిపివేయాలి

తహశీల్దారుకు సిపిఎం నాయకులు మురుగుడు సత్యనారాయణ వినతి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండల కేంద్రమైన భట్టిప్రోలు ఆద్దేపల్లి గ్రామంలో ప్రైవేటు 5జి సెల్ టవర్ నిర్మాణాన్ని తక్షణమే నిలిపివేయాలని సిపిఎం నాయకులు తహశీల్దారు ఐ మునిలక్ష్మికి వినతి పత్రం మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మురుగుడు సత్యనారాయణ మాట్లాడుతూ నివాస గృహాల మధ్య నిర్మిస్తున్న సెల్ టవర్‌తో రేడియేషన్ ప్రభావానికి అనారోగ్య సమస్యలు వస్తాయని అన్నారు. నిరంతరం కూలి పనులు చేసుకుని జీవించే పేదవారికి ఆరోగ్య రీత్యా పెను ప్రమాదం పొంచి ఉందని అన్నారు. దీనివల్ల ప్రజలు అనారోగ్యానికి గురి కావడమే కాక తలనొప్పి, క్యాన్సరు, చర్మవ్యాధులు వంటి రోగాల బారిన పడే ప్రమాదం ఉందని అన్నారు. కూలీ పనిచేసుకునే పేదలకు రోగాలు సంభవిస్తే వైద్య ఖర్చులు భరించే స్తోమత లేదని అన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని తక్షణమే సెల్ టవర్ నిర్మాణాన్ని నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ముందుగానే సెల్ టవర్ నిర్మాణానికి అనుమతులు ఏ విధంగా ఇస్తారని ప్రశ్నించారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉండే విధంగా అభివృద్ధి పనులు చేసుకోవాలని సూచించారు. ఇప్పటికైనా నిర్మాణ పనులను తక్షణమే నిలిపివేయాలని కోరారు. లేకుంటే దళితవాడ ప్రజలంతా ఐక్యమై ఆందోళన చేపడతామని హెచ్చరించారు. తక్షణం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు పి మనోజ్, సిపిఎం నాయకులు బట్టు నాగమల్లేశ్వరరావు, గ్రామస్తులు ఇర్మియా, కిరణ్, రవిచంద్ర, ఏసోబు, మురళి పాల్గొన్నారు.



తహశీల్దారుకు వినతి పత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

'కూటమి' విజయానికి కృషి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

టిడిపి కూటమి అత్యధిక సీట్లతో విజయం సాధించడంలో మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి తమ వంతు పాత్ర పోషించిందని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఫరూక్ షబ్లీ అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం మండల స్థాయిలో మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు షబ్లికి సత్కరించి అభినందనలు తెలిపారు. సమితి మండల అధ్యక్షులు ఇర్ఫాన్ బేగ్ మాట్లాడుతూ కూటమి ఏర్పడక ముందే ఎంహెచ్‌పిఎస్ తెలుగుదేశంకు అండగా ఉండి టిడిపిని గెలిపిస్తామని ప్రకటించినట్లు గుర్తు చేశారు. అప్పటి అధికార వైసిపి టిడిపి కూటమిపట్ల చేసిన దుష్ప్రచారాన్ని తిప్పికొట్టి మైనారిటీ హక్కుల పరిరక్షణ సంఘం సమర్థవంతంగా ఎదుర్కొని కూటమి విజయానికి దోహద పడిందని అన్నారు. కూటమి విషయంలో ముస్లింల పట్ల ఉన్న అపోహలను తొలగించి వారి ఓట్లు కూటమికి చేర్చే విషయంలో షబ్లి తీవ్ర కృషి చేశారని కొనియాడారు. తన కృషికి మండల స్థాయి మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి సభ్యులు తోడ్పాటు అందించినందుకు షబ్లి అభినందనలు తెలిపారు. సమితి ద్వారా జరిగే సేవా కార్యక్రమాలను ముందుకు కొనసాగించాలని సూచించారు. కార్యక్రమంలో సమితి ఉపాధ్యక్షులు సోహెల్, బషీరు, హాఫీజుల్ల, అక్బర్ భేగ్ , షేక్ కౌసర్ పాల్గొన్నారు.



ఫరూక్ షబ్లీకి అభినందిస్తున్న ముస్లిం సోదరులు

అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి

ప్రజాశక్తి - మేదరమెట్ల

కొరిశపాడు మండలం రాచపూడి గ్రామంలో అనుమానస్పద స్థితిలో యువకుడు మృతి చెందిన సంఘటన మంగళవారం వెలుగు చూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నాగులుప్పలపాడు మండలం పి అగ్రహారం గ్రామానికి చెందిన పీక రాజేష్ (37) అనే వ్యక్తి బేల్దారు మేస్త్రిగా పనిచేస్తున్నారు. ఈ క్రమంలో సోమవారం ఉదయం రాచపూడి గ్రామంలో భార్యతో కలిసి పనికి వచ్చాడని, బహిర్భూమికి వెళ్లి వస్తానని బయటకు వచ్చిన రాజేష్ తిరిగి పని వద్దకు రాలేదని తెలిపారు. భర్త రాకపోవడంతో భార్య ఇంటికి వెళ్ళిపోయిందని తెలిపారు. రాత్రికి కూడా రాజేష్ ఇంటికి రాకపోవడంతో బంధువులు రాజుపూడి గ్రామంలో వెతుకులాడారని తెలిపారు. గ్రామంలోని చింత తోపులో రాజేష్ విగతజీవిగా పడి ఉన్నట్లు గుర్తించారు. వెంటనే మృతుని బంధువులు పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు వివరాలు సేకరించారు. అనుమానస్పద మృతిగా కేసు నమోదు చేశారు. మృతునికి భార్యా, సంతానం ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పోలీసు విచారణలో పూర్తి వివరాలు వెల్లడి కావాల్సి ఉంది.



టిడిపి అధ్యక్షులు మైనేని మురళిని కృష్ణకు సత్కారం

మైనేని మురళీకృష్ణకు సత్కారం

ప్రజాశక్తి - కొల్లూరు

ఎఈఎల్‌సి పట్టణ చర్చి యూత్ ఆధ్వర్యంలో స్థానిక చర్చి సెంటర్ నందు వేమూరు శాసన సభ్యులు నక్క ఆనందబాబు ఎన్నికల్లో గెలిచిన సందర్భంగా ఎన్డీఎ కూటమి అఖండ విజయం సాధించి 12న చంద్రబాబు సీఎంగా ప్రమాణం స్వీకారం చేస్తున్న సందర్భంగా మండలంలో అఖండ మెజార్టీ తీసుకొచ్చిన (8059) టిడిపి మండల అధ్యక్షులు మైనేని మురళీకృష్ణను అభినందిస్తూ కేక్ కట్ చేయించారు. శాలువాతో మంగళవారం టౌన్ చర్చి యూత్, మహిళలు సత్కరించారు. కార్యక్రమంలో తెలుగుదేశం సీనియర్ నాయకులు పెదపూడి నాగరాజు, కొమ్ము తులామన్, ఎడ్ల శ్రీనివాస్, బుర్ర జగన్, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



బహుమతులిస్తున్న తహశీల్దారు, ఎంపీడీఓ, ఎంఈఓ

చంద్రబాబు ప్రమాణ స్వీకారం సందర్భంగా ముగ్గుల పోటీలు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేయనున్న సందర్భంగా మండల సమైక్య ఆధ్వర్యంలో ఎంపీడీఒ, తహశీల్దారు కార్యాలయాల ఆవరణలో డ్వాక్రా మహిళలకు ముగ్గుల పోటీలు మంగళవారం నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు తహశీల్దారు ఐ మునిలక్ష్మి, ఎంపిడిఒ మల్లికార్జునరావు, ఎంఈఓ నీలం దేవరాజ్ చేతుల మీదగా బహుమతులు అందజేశారు. కృష్ణా జిల్లా కేసర వద్ద జరిగే ప్రమాణ స్వీకార మహోత్సవానికి భట్టిప్రోలు మార్కెట్ యార్డు సమీపంలో ఏర్పాటు చేసిన బస్సుల ద్వారా మహిళలను తరలించనున్నట్లు ఎంపిడిఒ మల్లికార్జునరావు తెలిపారు. సిఎంగా చంద్రబాబు, క్యాబినెట్ మంత్రుల ప్రమాణ స్వీకార మహోత్సవానికి మండలం నుండి అధిక సంఖ్యలో ప్రజలు హాజరై జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎటీఎ శ్రీమన్నారాయణ, ఈఓపిఆర్ అండ్ ఆర్‌డి ఊహారాణి, రెవెన్యూ, మండల పరిషత్ కార్యాలయం, వెలుగు ప్రాజెక్టు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకారం వీక్షించేందుకు ఏర్పాట్లు

ప్రజాశక్తి - బాపట్ల

విజయవాడలో జరిగే ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని నియోజకవర్గ ప్రజలు ప్రత్యక్ష ప్రసారాలు వీక్షించేందుకు పట్టణంలో ఎల్‌సిడి తెరలు ఏర్పాటు చేశారు. ప్రత్యక్ష ప్రసారాన్ని బుధవారం రిలే చేస్తున్నట్లు శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ తెలిపారు. చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం అంగరంగ వైభవంగా జరుగుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలు వీక్షించే విధంగా స్థానిక వ్యవసాయ కళాశాల బీవినాద్ ఆడిటోరియం, పట్టణంలోని విజయలక్ష్మిపురం రోటరీ కళ్యాణ మండపం, బాపట్ల మార్కెట్ వద్ద గల ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఉదయం 9గంటల నుంచి ప్రత్యక్ష ప్రసారాలు వీక్షించేందుకు బిగ్ ఎల్ఈడి తెరలు అమర్చినట్లు తెలిపారు. నియోజకవర్గలోని నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వీక్షించాలని కోరారు.



విద్యుత్ వెలుగుల్లో బాపట్ల తహశీల్దారు కార్యాలయం

విద్యుత్ వెలుగుల్లో కార్యాలయాలు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

టిడిపి పూర్తి విజయాన్ని సాధించి నేడు ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేయనున్న దృష్ట్యా ప్రభుత్వ కార్యాలయాలు పచ్చ తోరణాలు, విద్యుత్ కాంతులతో నూతన శోభనం సంతరించుకున్నాయి. కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రభుత్వ కార్యాలయాలకు నూతన హంగులతో విద్యుత్ కాంతులతో శోభను అలంకరించినట్లు తహశీల్దారు మునిలక్ష్మి తెలిపారు. తహశీల్దారు, ఎంపిడిఒ కార్యాలయానికి విద్యుత్ కాంతులు విరాజిల్లటమే కాక నూతనంగా కార్యాలయాల పేర్లతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి ప్రజలను ఆకర్షించే విధంగా రూపొందించారు. దీనిలో భాగంగానే మంగళవారం ముగ్గుల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు.

బాపట్ల : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా స్థానిక తహశీల్దారు కార్యాలయాన్ని కనులు మిరు మిట్లు గొలిపే విధంగా విద్యుత్ దీపాలతో మంగళవారం అలంకరించారు.

పర్చూరు : చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా పర్చూర్లోని వ్యవసాయ, పంచాయతీరాజ్, ఇంజనీరింగ్, ఇతర ప్రభుత్వ కార్యాలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించినట్లు ఎడిఎ ఎ మోహనరావు, ఇతర అధికారులు తెలిపారు.

రేపల్లె : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేయనున్న సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలకు విద్యుత్ దీపాల అలంకరణ చేయాలని ఆదేశాలుండటంతో స్థానిక తహశీల్దారు, ఎంపిడిఒ కార్యాలయానికి రెండు రోజులుగా విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఇప్పటివరకు చంద్రబాబు మూడుసార్లు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసినప్పటికీ ఇటువంటి తరహా ఆదేశాలు ఇవ్వలేదు. తాను మారుతున్నాను, మారిన చంద్రబాబును మీరు చూస్తారని చెప్పిన చంద్రబాబు ఆదేశాలతో ప్రభుత్వ కార్యాలయాలు రంగు రంగులుగా దర్శనం ఇచ్చేందుకు ఇలాంటి ఏర్పాట్లు చేసినట్లు చర్చిస్తున్నారు.



ఎరువుల డీలర్లతో మాట్లాడుతున్న ఎడిఎ అక్తర్‌హుస్సేన్

ఎరువుల డీలర్లు నిబంధనలు పాటించాలి

ప్రజాశక్తి - రేపల్లె

ఎరువుల డీలర్లు ప్రభుత్వ నిబంధనలు పాటించి విక్రయాలు చేయాలని ఎడిఎ సయ్యద్ అక్తర్ హుస్సేన్ సూచించారు. మండలంలోని మార్కెట్ యార్డ్ నందు ఎరువుల డీలర్లతో మంగళవారం సమావేశం నిర్వహించారు. డీలర్లు అందరూ ఎరువులకు సంబంధించిన అన్ని స్టాప్ రిపోర్టర్లు, గ్రౌండ్ బ్యాలెన్స్ టాలీ అవ్వాలని అన్నారు. చలానా చెల్లించని వాళ్లు చెల్లించాలని చెప్పారు. రైతులకు సంబంధిత విస్తీర్ణం బట్టి ఎరువులు ఇవ్వాలని చెప్పారు. సకాలంలో ఎరువులు స్టాక్ రిజిస్టరును యాక్టివేషన్ చేయించుకోవాలని అన్నారు. ప్రతి దుకాణం వద్ద ఖచ్చితంగా ధరల పట్టికలు ప్రదర్శించాలని చెప్పారు. ఎమ్మార్పీకే ఉత్పత్తులు విక్రయించాలని అన్నారు. విక్రయాలకు సంబంధించిన రసీదులు అందజేయాలని చెప్పారు. ఎరువులు, పురుగు మందులకు దూరంగా విత్తనాల స్టాకు నిల్వ చేసుకోవాలని సూచించారు. రైతులకు ఏ నష్టం కల్పించినా, మోసం చేసిన డీలర్లపై కేసు నమోదు చేయడంతో పాటు లైసెన్సులు రద్దు చేస్తామని హెచ్చరించారు. జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి ఆర్ విజయ్ బాబు మాట్లాడుతూ ప్రతి రైతు వారి పొలంలో భూసార పరీక్షలు తప్పని సరిగా చేయించుకోవాలని అన్నారు. ఎఒ వాగోలు బుష్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి
7
బుధవారం 12 జూన్ 2024

ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తా

ప్రజాశక్తితో ఎంఎల్ఎ ఎంఎం కొండయ్య

ప్రజాశక్తి - చీరాల

ఎంఎల్ఎగా అత్యధిక మెజారిటీతో గెలిచిన ఎం ఎం కొండయ్య ప్రజాశక్తి తో మాట్లాడారు. 20వేల ఓట్ల కుపైగా మెజారిటీతో గెలు పొందారు. ప్రజలు తనపై పెట్టుకున్న నమ్మకానికి తగి నట్లు విధేయునిగా పని చేస్తానని అన్నారు. ప్రజాశక్తి తో ఆయన మాటల్లో...



ఎంఎల్ఎ ఎంఎం కొండయ్య

ప్ర. ఇంత భారీ మెజారిటీతో గెలుపొందారు. ఈ విజయం మీరెలా భావిస్తున్నారు?

కొండయ్య : ప్రజలు నాపై ఎంతో నమ్మకంతో గెలిపించారు. మీరందరూ ఈ గెలుపును ఎలా ఆనందిస్తున్నారో నేను కూడా అలానే సంతోషిస్తున్నాను. చంద్రబాబుగారిపై అభిమానం, నమ్మకంతో తెలుగుదేశంను ప్రజలు గెలిపించారు. ప్రజల నమ్మకం, ఆకాంక్షలకు అనుగుణంగా నిరంతరం అందుబాటు లో ఉండి పనిచేస్తాను. ఇంతటి విజయం ఇచ్చిన ప్రజలకు విధేయుడిగా ఉంటాను. నేను నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా బాధ్యతులు తీసుకున్నప్పటి నుండి పార్టీ క్యాడర్ వెన్నంటి నిలిచింది. నాతో ఉన్న కార్యకర్తలకు అండగా ఉన్నాను. వాళ్లందరి కృషిని గుర్తుపెట్టుకుని పనిచేస్తాను.

ప్ర. చీరాల నియోజకవర్గ అభివృద్ధికి మీరేమి చేయబోతున్నారు?

కొండయ్య : రానున్న ఐదేళ్లు ప్రణాళికాబద్దంగా పనిచేస్తామని చెప్పారు. నియోజకవర్గంలో ఉపాధి అవకాశాలు పెంచే విధంగా చేస్తా. పర్యాటక రంగం అభివృద్ధికి అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహకారం ఎంతో అవసరం ఉంది. చేనేత రంగం అభివృద్ధికి టెక్స్‌టైల్ పార్కు నిర్మాణం, పట్టణంలో మురుగునీటి పారుదల వ్యవస్థ ఆధునీకరించడం, దండుబాట రోడ్డు విస్తరణ, కుందేరు అభివృద్ధి వంటి పనులు ఒక ప్రణాళిక ప్రకారం చేయిస్తాను.

ప్ర. నియోజకవర్గ అభివృద్ధితోపాటు ప్రజల సమస్యలు, అవసరాలు ఏమైనా గుర్తించారా?

కొండయ్య : నియోజకవర్గంలో ప్రజలు చాలా రకాల సమస్యలు ఉన్నాయి. వ్యక్తిగతంగా ఏదైనా ఇబ్బంది ఉందని నా వద్దకు వస్తే అందుబాటులో ఉండి నా వంతు చేతనైన సహాకం తప్పకుండా చేస్తాను. దీనితోపాటు ప్రభుత్వం చేయదగిన పనులు ఉన్నాయి. ప్రధానంగా పేదలకు సొంత ఇళ్లు కట్టుకోవడం ఒక కల. పేదల కల నెరవేర్చేందుకు చంద్రబాబునాయుడు సహకారంతో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి స్థలాలు ఇచ్చి ఇళ్లు నిర్మిచే పని చేస్తాను. పేదలకు సేవ చేయడమే మహా భాగ్యంగా పెట్టుకుని పనిచేస్తాను. ప్రజలు నాపై పెట్టుకున్న నమ్మకానికి విధేయుడనై పనిచేస్తాను. ఐదేళు చీరాలలోనే ప్రజలు అందుబాటులో ఉంటాను. ఇంకా చేయాల్సిన పనులు అనేకం వస్తుంటాయి. ప్రజల అవసరానికి తగ్గట్లుగా ప్రణాళికా బద్దంగా పనిచేస్తాను. అన్ని విషయాలు ఇప్పుడే చెప్పలేను. ప్రభుత్వం ఏర్పడి పాలన గాడిలో పడితే క్రమపద్ధతిలో పనులు జరుగుతాయి.



మెట్ల మార్గాన మోకాళ్ళతో వెళ్లిన నర్రా కాంతయ్య

67 ఏళ్ల వయస్సులో మోకాళ్లపై నడిచి..

ప్రజాశక్తి - అద్దంకి

తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు, శాసన సభ్యులు గొట్టిపాటి రవికుమార్ సాధారణ ఎన్నికల్లో అఖండ విజయాన్ని సాధించి ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా పట్టణంలోని నర్రావారిపాలెంకు చెందిన నర్రా కాంతయ్య 67ఏళ్ల వయస్సులో కూడా సింగరకొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి మెట్ల మార్గంలో మోకాళ్లపై నడిచి స్వామిని మంగళవారం దర్శించుకుని మొక్కు తీర్చుకున్నారు. అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు చిన్ని శ్రీనివాసరావు, పట్టణ, గ్రామీణ ప్రాంత తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నిర్మాణాలకు అనుమతులు తప్పనిసరి

బావుడా వైస్ చైర్మన్ బాబురావు

ప్రజాశక్తి - బాపట్ల

బాపట్ల అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ (బావుడ) పరిధిలో చేపట్టే నిర్మాణాలు, కట్టడాలకు అనుమతులు తప్పనిసరని బాపట్ల అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ వైస్ చైర్మన్ కె బాబురావు అన్నారు. స్థానిక మున్సిపల్ కౌన్సిల్ హాలులో మంగళవారం ఏర్పాటు చేసిన బాపట్ల, రేపల్లె, వేమూరు నియోజకవర్గాలతోపాటు కాకుమాను, పెదనందిపాడు మండలాల్లోని పంచాయ తీ కార్యదర్శులకు నూతన సాంకేతిక పరిజ్ఞానంపై మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ అనుమతులు తీసుకున్న అనంతరం నిర్మాణాలు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. బాపట్ల అర్బన్ డెవలప్ మెంట్ పరిధిలో రెండు పురపాలక సంఘాలతో పాటు పంచా యతీలు కూడా ప్రతి నిర్మాణంకు అనుమతులు తప్పని సరిగా తీసుకోవాలని అన్నారు. బహుళ అంతస్తులతో సహా అనుమతులు తీసుకున్న తర్వాత మాత్రమే నిర్మాణాలు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతి పరిధిలో భవన నిర్మాణాలకు అనుమతులను మ్యాను వల్‌గా కాకుండా ఆన్‌లైన్ విధానాన్ని బావుడ అమలు చేస్తుందన్నారు. ఆన్‌లైన్ విధానంలో లైసెన్స్‌డ్ టెక్నికల్ పర్సన్ ద్వారా దరఖాస్తు చేయించి పంచాయతీలకు సంబంధించిన ఫీజులు, బావుడా అభివృద్ధి ఫీజులు చెల్లించిన తర్వాత పంచాయతీ కార్యదర్శులు అనుమతులు మంజూరు చేయాలని అన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బాబురావు

300చదరపు మీటర్లలోపు నిర్మించుకునే నివాస భవన నిర్మాణాల అనుమతి మంజూరు చేసే అధికారం పంచాయితీ కార్యదర్శులకు, నివాసేతర నిర్మాణాలకు అనుమతులు ఇచ్చే అధికారం బావుడాకు ఉందన్నారు. నూతన ఆన్‌లైన్ విధానంపై పంచాయతీల్లో ప్రజలకు అవగాహన కల్పించి పంచాయతీ పరిధిలో ప్రణాళికా బద్ధంగా భవనాలు, లేఔట్లు నిర్మించి పంచాయతీల అభివృద్ధికి పాటుపడాలని అన్నారు. పంచాయతీ కార్యదర్శులు, బావుడ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అనుమతుల మంజూరులో జాప్యం జరగకుండా త్వరితగతిన భవన నిర్మాణలకు అనుమతులు మంజూరు చేయాలని సూచించారు. కార్యక్రమంలో డిఎల్‌పిఓ శంకర్రావు, డిఎల్‌పిఓ స్వరూపరాణి, ఎపిఓ వెంకటేశ్వర్లు, ఈఒపిఆర్డీ ఎలీషా బాబు, పంచాయతీ కార్యదర్శులు, లైసెన్స్‌డ్ టెక్నికల్ పర్సన్లు, బావుడ సిబ్బంది నరేష్, దివ్య, భార్గవ్ పాల్గొన్నారు.

ఆకుకూరలతో ఆరోగ్యానికెంతో మేలు

సిడిపిఓ కృష్ణకుమారి

ప్రజాశక్తి - పంగులూరు

ఆకుకూరలతో తిన్న ఆహారం ఆరోగ్యానికి ఎంతో మేలని గర్భిణీలు, బాలింతలు, కిషోర బాలికలు నిత్యం ఆకుకూరలతో కలిసిన ఆహారాన్ని తీసుకోవాలని కొరిశపాడు ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ కృష్ణకుమారి అన్నారు. మండలంలోని అలవలపాడు గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీలు, బాలింతలు, కిషోర బాలికలకు ఆమె ఆకుకూరలు విత్తనాలు మట్టితో కలిపి పంపిణీ చేశారు. గర్భిణీలు, బాలింతలు, కిషోర బాలికలకు ఆయా సమయాల్లో పుష్టి కరమైన ఆహారం ఎంతో అవసరమని చెప్పారు. ఆకుకూరలతో తిన్న ఆహారంలో అనేక పోషక విలువలు అందుతాయని చెప్పారు. సీజనల్‌గా ఈ నెలలో బీర, పొట్లకాయ, కాకర, టమోట సాగు చేస్తుంటారని తెలిపారు. వీటితో పాటు ఆకుకూరలైన పాలకూర, తోటకూర విత్తనాలను సాగు చేస్తుంటారని అన్నారు. ఈ కూరలను ఆహారం లో తింటే మంచి ఆరోగ్యం లభిస్తుందని చెప్పారు. అందుకోసం ఆకు కూరల విత్తనాలను మట్టిలో కలిపి, ఉండలుగా చుట్టి గర్భిణీలు, బాలింతలకు ఇస్తున్నా మని చెప్పారు. ఈ విత్తనాలను ఇళ్ల దగ్గర నాటుకొని మొక్కలు పెంచుకొని ఆ కూరగాయలు, ఆకుకూరలతో



ఆకుకూరల విత్తనాలను మట్టిలో కలిపిస్తున్న సిడిపిఓ

తినాలని చెప్పారు. ఆకుకూరలు, కూరగాయల విత్తనాలను అందరికీ అందజేస్తున్నట్లు చెప్పారు. ఆరోగ్యాలు బాగుంటేనే ఆరోగ్యవంతమైన పిల్లలు పుడతారని అన్నారు. పుట్టిన పిల్లలు కూడా ఆరోగ్య వంతంగా పెరుగుతారని అన్నారు. కిషోర బాలికలు రుతు చక్రం సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. ఆ సమయంలో వ్యక్తిగత శుభ్రతతో పాటు ఆరోగ్యవంతంగా ఉండేందుకు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పంగు లూరు, ముప్పవరం సెక్టార్ల సూపర్వైజర్లు జయప్రద, పద్మజ, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు, గర్భిణీలు, బాలింతలు, కిషోర బాలికలు పాల్గొన్నారు.

బ్లాక్ మార్కెట్‌కు విత్తనాలు పంపిస్తే లైసెన్స్ రద్దు

సహాయ వ్యవసాయ సంచాలకులు ధనరాజ్

ప్రజాశక్తి - వేటపాలెం

విత్తనాలు బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తే లైసెన్స్ రద్దు చేస్తామని వ్యవసాయ సహాయ సంచాలకులు కె ధనరాజ్ హెచ్చరించారు. మండలంలోని ఎరువుల దుకాణాలను మంగళవారం తనిఖీ చేశారు. లైసెన్సు, స్టాక్ రిజిస్టర్, బిల్లు బుక్స్, ఇన్వాయిస్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ శాఖ గుంటూరు స్పెషల్ కమిషనర్ ఆదేశాల ప్రకారం జిల్లా వ్యసాధికారి సూచన మేరకు 1966 విత్తన చట్టం ప్రకారం జిల్లా ఇంటర్నల్ స్క్వాడ్స్ ఏర్పాటు చేసి 100శాతం విత్తన షాప్ లైసెన్సు వెరిఫికేషన్ చేస్తున్నామని అన్నారు. ఇంటర్నల్ స్క్వాడ్‌లో భాగంగా అద్దంకి ప్రాంతానికి చీరల సబ్ డివిజన్‌లో(చీరల, వేటపాలెం, చినగంజం) భాగంగా వేటపాలెం మండల విత్తన యజమానులు సర్టిఫై చేసిన విత్తనాలు, క్వాలిటీ ఉన్న విత్తనాలు అప్రూవల్ ఉన్న కంపెనీ నుంచి తెచ్చి



ఎరువుల దుకాణంలో రికార్డులు తనిఖీ చేస్తున్న ఎడిఎ

అమ్ముకోవాలని తెలిపారు. నకిలీ విత్తనాలు అమ్మడం వల్ల ఎవరైనా రైతులు నష్టపోయినట్లు పిర్యాదులు అందితే కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. కార్యక్రమంలో రాఘవేంద్ర ట్రేడర్స్, గోవర్ధన ఫెర్టీలేజర్, లక్ష్మి శ్రీనివాస ట్రేడర్స్, ఎఒ ఐ కాశీవిశ్వనాథ్, విఎఎ జయప్రకాష్ పాల్గొన్నారు.



మండల సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ

అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి

ప్రజాశక్తి - సంతమాగులూరు

రానున్న ప్రభుత్వంలో అన్ని గ్రామాల్లో అభివృద్ధి, సంక్షేమం సమాంతరంగా అమలు చేస్తామని, అధికారులు ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుని పనిచేయాలని ఎంపీడీఓ డి కాశయ్య కోరారు. స్థానిక మండల పరిషత్ సమావేశ హాలులో ఎంపీపీ యనుబర్ల యలమంద అధ్యక్షతన మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం మంగళవారం నిర్వహించారు. సర్పంచులు, ఎంపీటీసీలు ఆయా గ్రామాల్లో నెలకొన్న సమస్యలు, అభివృద్ధి పనుల వివరాలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ప్రజాప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు అధికారులు సమాధానమిస్తూ ప్రగతి నివేదికను చదివి వినిపించారు. సమావేశంలో తహశీల్దారు టి ప్రశాంతి, గ్రామ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

చంద్రబాబు ప్రమాణ స్వీకారోత్సవానికి ఆర్టీసీ బస్సులు

ప్రజాశక్తి - బాపట్ల

చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారోత్సవ సభకు వెళ్లేందుకు బాపట్ల నుండి విజయవాడకు ప్రత్యేక ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రజా రవాణా జిల్లా అధికారి మంగళవారం తెలిపారు. జిల్లాలో ప్రతి నియోజకవర్గంలో నుండి నాలుగు బస్సులు విజయవాడకు బయలుదేరే విధంగా ఏర్పాటు చేశామని అన్నారు. బుధవారం ఉదయం ఐదు గంటలకే టిడిపి నాయకులు ఎంపిక చేసిన ప్రాంతాలకు బస్సులు చేరుకుంటాయని అన్నారు. ఉదయం 6 గంటలకు ఆయా ప్రాంతాల నుండి బయలుదేరుతాయని తెలిపారు. రేపల్లె, వేమూరు, చీరాల, అద్దంకి, పర్చూరు నియోజకవర్గాల తోపాటు బాపట్ల నియోజకవర్గంలో బాపట్ల, పిట్టలవానిపాలెం, కర్లపాలెం టిడిపి కార్యాలయాల నుండి ఉదయం 6గంటలకు బస్సులు విజయవాడ బయలు దేరుతాయని తెలిపారు.



మధుసూదన ప్రసాద్‌ను సన్మానిస్తున్న దృశ్యం

మధుసూదన ప్రసాద్‌కు సత్కారం

ప్రజాశక్తి - కొల్లూరు

ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి విజయ బేరి మోగించిన సందర్భంగా మండలంలోని అంగన్‌వాడీ సిబ్బంది తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. పూలమాల, శాలువాతో తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎంపీపీ కనగాల మధుసూదన ప్రసాద్‌ను మంగళవారం సన్మానించారు. ఈసందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడారు. వైసిపి ప్రభుత్వంలో అంగన్‌వాడీల సమస్యలు పట్టించుకోలేదని పేర్కొన్నారు. గతంలో వలె టిడిపి ప్రభుత్వం అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడి కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.


జయహో.... చంద్రన్న.....
ప్రజల హృదయాలలో బలమైన స్థానం పొంది
నేడు నాల్గవసారి ముఖ్యమంత్రి వర్యులు గా
ప్రమాణ స్వీకారం చేయుచున్న
మా ప్రియతమనేత
మాన్యశ్రీ నారా చంద్రబాబునాయుడు గారికి
హృదయపూర్వక శుభాకాంక్షలతో ...
మాపై నమ్మకంతో ...
మా నాన్న ను గెలిపించిన చీరాల నియోజకవర్గ
ప్రజలందరికీ మా హృదయపూర్వక
కృతజ్ఞతాభివందనములు
మాన్యశ్రీ నారా చంద్రబాబునాయుడు గారు
రాష్ట్రముఖ్యమంత్రివర్యులు, ఆంధ్రప్రదేశ్
శ్రీ మద్దులూరి మాలకొండయ్య గారు
శాసనసభ్యులు, చీరాల
మద్దులూరి అమర్‌నాధ్
తెలుగు యువతనాయకులు
చీరాల నియోజకవర్గం.
మద్దులూరి మహేంద్రనాధ్
తెలుగు యువతనాయకులు
చీరాల నియోజకవర్గం.